క్లుప్తంగా

జమ్మానకు అభినందనలు



జమ్మానకు అభినందనలు తెలుపుతున్న గిరిజనులు

పార్వతీపురం: బడిదేవర బోడికొండ న్యాయ పోరాటంలో విజయం సాధించిన టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్‌కు గిరిజనులు అభినందనలు తెలిపారు. ఈ మేరకు మండలంలోని పిండిలోవ గ్రామాన్ని ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు జమ్మాన ప్రసన్నకుమార్‌కు అడుగడుగునా నీరాజనాలు పలికారు. బోడికొండ వివాదంలో కోర్టు తీర్పు సానుకూలంగా రావడంతో గిరిజనుల కళ్లల్లో సంతోషం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా జమ్మానను గ్రామస్తులు హర్షధ్వానాలతో ఊరేగించి అభినందించారు. కార్యక్రమంలో గిరిజనులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నేడు వంతరాంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

బలిజిపేట: సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని వంతరాం గ్రామంలో బుధవారం ఉచిత నేత్ర వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నామని దీనిని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. శ్రీకాకుళంలోని జెమ్స్ హాస్పిటల్ వైద్యులు శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. శిబిరానికి హాజరయ్యే వారు ఆధార్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం తప్పనిసరిగా తీసుకురావాలని స్పష్టం చేశారు.

సాలూరులో నేత్ర వైద్య శిబిరం

సాలూరు: పట్టణంలోని నవజీవన్ ట్రస్ట్ వద్ద ఐఆర్‌డీఎస్ ఆధ్వర్యంలో విజయనగరం పుష్పగిరి కంటి ఆస్పత్రి సౌజన్యంతో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా కంటి చికిత్స శిబిరం విజయవంతమైంది. శిబిరానికి 116 మంది హాజరు కాగా వైద్యులు నేత్ర పరీక్షలు చేసి 43 మందికి ఆపరేషన్‌లు అవసరమని గుర్తించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. శిబిరంలో నవజీవన్ ఆశ్రమ నిర్వాహకులు చిన్నమ్ములు, స్వాతిశ్రీ, పుష్పగిరి కో ఆర్డినేటర్ సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

390 మందికి వైద్య పరీక్షలు

సాలూరు: పట్టణంలోని డబ్బివీధి సమీపంలో ప్రేమ హాస్పిటల్ నందు మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. వైద్యులు బవిరెడ్డి శామ్యూల్‌రాజు, ఎస్.తిరుమలాదేవి, బి.భరత్‌కుమార్. డి.విద్యాసాగర్ తదితర వైద్యులు సుమారు 390 మందికి వైద్యపరీక్షలు చేసారు. ఎక్స్‌రేలు, బీఎండీ టెస్టులు తదితర ప్రత్యేక టెస్టులను నిర్వహించారు. శిబిరానికి ప్రజలతో పాటు పలువురు కౌన్సిలర్‌లు, ప్రముఖులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

తప్పల్లేని ఓటరు జాబితాకు సహకరించాలి



తహసీల్దార్ ఎన్వీ రమణ

సీతానగరం: మండలంలో తప్పులు లేని ఓటరు జాబితా తయారుచేయడానికి బీఎల్వోలకు అవసరమైన సమాచారాన్ని ఇచ్చి ప్రజలు సహకరించాలని తహసీల్దార్ ఎన్వీ రమణ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన మండలంలోని తామరఖండి, పెద భోగిలి, సీతానగరం, బుడ్డిపేట, గెడ్డలుప్పి, బగ్గందొరవలసలోని పోలింగ్ బూత్‌లను సందర్శించి ఓటర్ల జాబితాలో సవరణలు, చేర్పులు, తొలగింపుల వివరాలను పరిశీలించారు.

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ



విద్యార్థులకు కళ్లద్దాలు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ

బాదంగి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో దృష్టి లోపంతో బాధపడుతున్న 18 మంది విద్యార్థులకు కళ్లద్దాలు మంగళవారం పంపిణీ చేశారు. వైఎస్సార్ కంటివెలుగు పథకం ద్వారా నేత్రవైద్య తనిఖీలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్స, కళ్లద్దాలు ప్రభుత్వం అందిస్తుండడం చాలా మంచి కార్యక్రమమని ప్రధానోపాధ్యాయుడు డి.సత్యనారాయణ తెలిపారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బహుమతుల ప్రదానం

రేగిడి: మండలంలోని ఉంగరాడమెట్ట వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన హస్తకళలు, చిత్రలేఖనం పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు. క్రాఫ్ట్స్‌పై అవగాహన కల్పించడమే లక్ష్యంగా కేంద్ర జౌళీ మంత్రిత్వ శాఖ ఈ పోటీలు నిర్వహిస్తోందని, విద్యార్థులు కూడా తమదైన శైలిలో చిత్రాలు గీసి, నైపుణ్యం చాటుకుంటున్నారని ప్రిన్సిపాల్ బి.బుచ్చిరాజు తెలిపారు.

ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్ రావాలి

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురం టౌన్: దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తన హయాంలో పార్టీలకతీతంగా సంక్షేమం, అభివృద్ధి అందించారని, మరోమారు సీఎంగా ఆయనే ఉండాలని ఎమ్మెల్యే జోగారావు కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన పట్టణంలోని కొత్త బెలగాం సచివాలయాల పరిధిలో, మండలంలోని వెంకంపేట గ్రామం సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సంక్షేమం, అభివృద్ధి బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం ఆయా డివిజన్లలో వైఎస్సార్‌సీపీ జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి ఇప్పటివరకు రూ.800 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేయించామని, ఇప్పటికే రూ.650 కోట్ల వరకు పనులు పూర్తయ్యాయని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూడలేని టీడీపీ, జనసేన నాయకులు గుంతల రోడ్లంటూ నిరసన తెలపడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. నాలుగేళ్ల పరిపాలనా కాలంలో వెంకంపేట గ్రామం సచివాలయ పరిధిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ. 13.10 కోట్లు ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. డీబీటీ ద్వారా రూ.9.47 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.2.17 కోట్లను ప్రజలకు అందజేశామని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోనుగౌరీశ్వరి, వైస్ చైర్‌పర్సన్ కొండపల్లి రుక్మిణి, వైస్‌చైర్మన్ యిండుపూరు గున్నేశ్వర రావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మంత్రి రవికుమార్, ఎంపీపీ మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఏఎంసీ చైర్‌పర్సన్ భాగ్యశ్రీ, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బి.కృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొమ్మి రమేష్, స్థానిక సర్పంచ్ కృష్ణారావు, పట్టణ జేసీఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



వెంకంపేటలో సంక్షేమ పథకాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జోగారావు



సీతానగరం: సంక్షేమపథకాల డిస్‌ప్లేను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ బాబ్జీ, పార్టీ సీనియర్ నాయకుడు శ్రీరాములునాయుడు



సీతానగరం: వృద్ధుడికి జగనన్నే మా నమ్మకం బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

అంటిపేటలో వై ఏపీ నీడ్స్ జగన్

సీతానగరం: జగనన్న ప్రభుత్వ పాలనలో అంటిపేట పంచాయతీలో ప్రతి కుటుంబానికి, ఏదో రూపంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ 16.68 కోట్ల మేలు జరిగిందని జెడ్పీటీసీ మామిడి బాబ్జీ, వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకుడు బి.శ్రీరాములునాయుడు అన్నారు. ఈ మేరకు వైఏపీ నీడ్స్ జగన్(ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమం అంటిపేటలో సర్పంచ్ జి.తిరుపతి రావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బి.చిట్టిరాజుల ఆధ్వర్యంలో పండగ వాతావరణంలో మంగళవారం జరిగింది. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ కె. కుమారవర్మ, కార్యదర్శి శశిభూషణరావు, ఎంపీటీసీ ఎస్.నిర్మల, డీసీసీబీ డైరెక్టర్ అంబటి కృష్ణంనాయుడు, ఆయకట్టు సంఘం మాజీ చైర్మన్‌లు దానబాబు, వెంకటప్పలనాయుడు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.తిరుపతిరావు, వైఎస్సార్ సీపీ మండల నాయకులు ఆర్వీ పార్థసారథి, బి.ముకుందరావు, కె.శ్రీనివాసరావు, డి.సింహాచలం, పలుగ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు సీహెచ్ కృష్ణ, ఎస్.గౌరి, వై అరుణకుమారి, మాజీ సర్పంచ్ ఎస్.మహేశ్వరరావు, గృహసారథులు, మండల జేఏసీ కన్వీనరు యు.సురేష్‌కుమార్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



బలిజిపేట: బర్లిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన జెడ్పీటీసీ రవికుమార్, నాయకులు

అంటిపేటలో తనిఖీ చేసిన ఎమ్మెల్యే

సీతానగరం మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్న 'వైఏపీ నీడ్స్ వైఎస్ జగన్' కార్యక్రమాలకు ప్రజలనుంచి వస్తున్న స్పందన, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏరీతిలో అందిపుచ్చుకుంటున్నారో తెలుసుకునేందుకు ఎమ్మెల్యే అలజంగి జోగారావు మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం నుంచి సర్పంచ్ జి.తిరుపతిరావు, డీసీసీబీ డైరెక్టర్ అంబటి కృష్ణంనాయుడు, ఎంపీటీసీ ఎస్ నిర్మల ఆధ్వర్యంలో అంటిపేటలో వందలాదిమంది పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు జగనన్న ఆంధ్ర ప్రదేశ్‌కు ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు మంగళవారం రాత్రి గ్రామానికి వచ్చి పరిశీలించి జగనన్నే మా నమ్మకం కరపత్రాన్ని వృద్ధుడికి ఇచ్చి జగనన్నను మరోసారి దీవించాలని కోరారు.

సంక్షేమం కావాలంటే మళ్లీ జగన్ రావాలి

బలిజిపేట: రాష్ట్రంలో సంక్షేమపాలన కావాలంటే సీఎం జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని జెడ్పీటీసీ రవికుమార్ అన్నారు. ఈ మేరకు మండలంలోని బర్లిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు సంపూర్ణంగా లభించాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉంటూ జీవనోపాధి సజావుగా సాగాలంటే సంక్షేమ సారథి జగన్మోహన్ రెడ్డి పాలనలోనే అది సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జి.శారద, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, ఎంపీడీఓ విజయలక్ష్మి, సచివాలయ కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు శ్రీరాములునాయుడు, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు గంగయ్య, జి.జగన్, పి.నారాయణరావు, బి.కృష్ణ, ఎ.మహేష్ మాస్టారు, జి.శంకర్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



సాలూరు: మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



సాలూరు మండలం నార్లవలసలో నిర్వహిస్తున్న కార్యక్రమం



దబ్బగెడ్డ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు

క్రీడానైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఆడుదాం-ఆంధ్రా

సీతానగరం: గ్రామాల్లోని యువతీ యువకుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు దోహదపడతాయని ఎంపీడీఓ బి.కృష్ణ మహేష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంఈఓ జి. సూరిదేముడు,స్థానిక ఉన్నత పాఠశాల పీడీ ఎం శ్రీనివాస్‌లతో కలిసి 'ఆడుదాం- ఆంధ్రా' క్రీడాపోటీల నిర్వహణపై పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులతో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ క్రీడల పోటీల్లో పాల్గొనే వారికి 15 సంవత్సరాల వయస్సు పైడి ఉండాలని, అర్హత ఉన్న యువతీయువకులు టీమ్‌లుగా ఏర్పడి నిర్దేశించిన సచివాలయిల్లో వారి పేర్లు ఎన్‌రోల్ చేసుకోవాలని సూచించారు. ఎంఈఓ జి సూరిదేముడు మాట్లాడుతూ క్రీడలు నిర్వహించడానికి జోగింపేటలోని కేజీబీవీ, స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యాలయాల ప్రాంగణాలు అనుకూలమన్నారు. స్థానిక ఉన్నత పాఠశాల పీడీ ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మండలంలోని సచివాలయాల పరిధిలో డిసెంబర్ 15 నుంచి 2024 జనవరి 15వ తేదీ వరకూ వివిధస్థాయిల్లో క్రీడలు నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌ఆర్డీ కె.కుమారవర్మ, పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ బి.కృష్ణమహేష్‌రెడ్డి

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



పౌష్టికాహార ప్రదర్శనను తిలకిస్తున్న అధికారులు

రేగిడి: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్య లభిస్తుందని, ప్రతిఒక్కరూ రోజువారీ తినే ఆహారంలో పౌష్టికాహారం ఉండేలా చూసుకోవాలని ఎంపీడీవో శ్యామలాకుమారి అన్నారు. మండలంలోని చాటాయివలస గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహార పదార్థాల ప్రదర్శనను ఆమె మంగళవారం సందర్శించి, కాసేపు మాట్లాడారు. రక్తహీనత బారి నపడకుండా జాగ్రత్త వహించాలని గర్భిణులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గర్భిణులు, బాలింతలు ఆరోగ్యం కాపాడుకోవాలని, మీ ఆరోగ్యం బాగుంటేనే పిల్లల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కరణం గోవిందరావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శశికళ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న మండల పరిషత్ ప్రత్యేకాధికారి కల్యాణచక్రవర్తి

రేగిడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ అభివృద్ధి పనులపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. మండల పరిషత్ ప్రత్యేకాధికారి ఎ.కల్యాణచక్రవర్తి మాట్లాడుతూ గ్రామాల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, వాటి స్థితిగతులపై సమీక్షించారు. నాడు-నేడు పనులపై జరిగిన సమీక్షలో ప్రస్తుతం నిర్మాణ దశలోని భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. జగనన్న కాలనీ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని, ప్రతీ గ్రామంలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్యామలా కుమారి, తహసీల్దార్ సుదర్శనరావు, ఎంఈవో ఎంపీ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి వితరణ

బలిజిపేట: మండలంలోని పెదపెంకి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి అదే గ్రామానికి చెందిన యూత్‌లీడర్ జి.హరనాథ్ రూ.10వేలు వితరణగా అందించారు. ఈ మొత్తాన్ని నేతాజీ గ్రంథాలయ వ్యవస్థాపకుడు సంజీవనాయుడు మంగళవారం తన చేతుల మీదుగా ఆ కుటుబానికి అందజేశారు. గ్రామానికి చెందిన రాయి గణపతి కుటుంబం ఆర్థికంగా చితికిపోవడంతో దాత హరనాథ్ స్పందించి ఈ వితరణను వారికి అందించినట్లు సంజీవనాయుడు ఈ సందర్భంగా తెలిపారు. ఇటువంటి సేవాభావాన్ని యువకులు కలిగి ఉండడం ఎంతో గొప్ప విషయమని ప్రశంసించారు. కార్యక్రమంలో గ్రామంలోని యువకులు పాల్గొన్నారు.



వితరణ అందిస్తున్న సంజీవనాయుడు

లిప్ శిక్షణను బోధనలో అమలుచేయాలి



ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ సామల

బలిజిపేట: లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం (లిప్)లో నేర్చుకున్న విద్యా విధానాలను ఉపాధ్యాయులు బోధనలో అమలుచేయాలని ఎంఈఓ-1 సామల సింహాచలం తెలిపారు. ఈ మేరకు బలిజిపేట ఉన్నత పాఠశాల వద్ద స్కూల్ కాంప్లెక్స్‌స్థాయిలో నిర్వహించిన లిప్ రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాన్ని పెంపొందించాలని చెప్పారు. శిక్షణలో అవగాహన చేసుకున్న వివిధ నూతన బోధనాంశాలను తరగతి గదిలో అమలుచేసి విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులు సాధించేలా చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయప్రసాద్, బలిజిపేట, సీతానగరం మండలాలకు చెందిన తెలుగు సబ్జెక్ట్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాతృ మరణాల నివారణే ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ జగన్నాథరావు

పార్వతీపురం టౌన్: మాతృమరణాల నివారణ ధ్యేయంగా సిబ్బంది పనిచేయాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ జగన్నాథరావు ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాతృమరణాలపై జిల్లా ఆరోగ్య కార్యాలయంలో నిర్వహించిన ఉప జిల్లా కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సాలూరు పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో జరిగిన మాతృమరణాలపై విశ్లేషించారు. మృతిచెందిన వారికి సాలూరు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందించిన వైద్యసేవలపై, వైద్యాధికారి, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలను ఆరాతీశారు. గర్భధారణ కాలంలో, ప్రసవానంతర సమయంలో నిర్వహించే ఆరోగ్య తనిఖీలు, పరీక్షలను నమోదు చేసే ఎంసీపీ కార్డులను పరిశీలించారు. కమిటీ సమావేశంలో డీఐఓ టి.జగన్‌మోహన్‌రావు, ప్రోగ్రాం అధికారి వినోద్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఆదర్శంగా 'జీవా' పంటల సాగు



రాయగడ జమ్ములో సాగు చేస్తున్న పంటలను పరిశీలిస్తున్న నాబార్డ్ కన్సల్టెంట్ సతీష్

గుమ్మలక్ష్మీపురం: జట్టు ట్రస్ట్, నాబార్డ్ సహకారంతో పైలెట్ ప్రాజెక్ట్‌గా నిర్వహిస్తున్న 'జీవా' కార్యక్రమం ద్వారా చేపడుతున్న పంటల సాగు ఆదర్శంగా ఉన్నాయని నాబార్డ్ కన్సల్టెంట్ సతీష్ అన్నారు. మండలంలోని రాయగడ జమ్ము, గొరడ, పెంగవ, వల్లాడ గ్రామాల్లో 'జీవా' ప్రాజెక్టులో భాగంగా మామిడి మొక్కలలో అంతర పంటలుగా సాగు చేస్తున్న పంటలను, నాటుకోళ్ల పెంపక కేంద్రాన్ని నాబార్డ్ డాక్యుమెంటర్ హర్ష్ కమాత్‌తో కలిసి మంగళవారం సందర్శించారు. పంటల సాగు విధానం, రైతుల అనుభవాలను చిత్రీకరించారు. అలాగే సేంద్రియ ఎరువులు, కషాయాల తయారీని పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు జట్టు ట్రస్ట్ చేస్తున్న కృషిని అభినందించారు. మాతోట జీవా కమిటీ అధ్యక్షుడు తాడంగి జమ్మయ్య, జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రహరాజ్, కో-ఆర్డినేటర్ ప్రభోధ్, రిసోర్స్‌పర్సన్ పేకాపు మురళి, పువ్వల రామారావు తదితరులున్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ: డీఐఓ



వనజ హాస్టల్‌లో విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిశీలిస్తున్న డీఐఓ జగన్మోహనరావు

జియ్యమ్మవలస: ప్రజారోగ్యంపై వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై సిబ్బందిని ఆరాతీశారు. రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. గ్రామాల్లో అందిస్తున్న వైద్య సేవలపై సిబ్బందితో సమీక్షించారు. మాతా శిశు ఆరోగ్యంపై ఎక్కువగా దృష్టి సారించాలని సూచించారు. పీహెచ్‌సీలో సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి బుధ, శనివారాల్లో సార్వత్రిక టీకా కార్యక్రమం నిర్వహించాలని, గర్భిణులు, చిన్నారులకు సకాలంలో టీకాలు వేయాలని సూచించారు. అనంతరం వనజ గ్రామంలో గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య తనిఖీలు చేశారు. ఆయన వెంట వైద్యాధికారులు డాక్టర్ పి.సాయిప్రసన్న, పి.జగదీష్, సీహెచ్ హైమావతి ఉన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట

- 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.157 కోట్ల స్త్రీనిధి రుణాలు ఇవ్వడమే లక్ష్యం
- స్త్రీనిధి ఏజీఎం ఎ.ఉమామహేశ్వరరావు

రామభద్రపురం: మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వెలుగు స్త్రీనిధి ఏజీఎం ఎ.ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో సీసీలు, వీవోలతో సమావేశమైన ఆయన మండలంలో ఎంతమందికి, ఎంత మేర స్త్రీనిధి రుణాలు అందజేశారు.. ఎంతమేర రుణ వసూళ్లు జరిగాయన్న అంశాలపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలో రూ.157 కోట్ల స్త్రీనిధి రుణాలు ఇచ్చేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. జిల్లాలో 26,649 మందికి రూ.157 కోట్ల రుణం ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకు 15,617 మంది మహిళా సంఘాల సభ్యులకు రూ.108 కోట్ల స్త్రీనిధి రుణాలు ఇచ్చామన్నారు. 2024 మార్చిలోపు రుణ లక్ష్యం పూర్తి చేస్తామన్నారు. మహిళలు జీవనోపాధి మెరుగుపరచుకునేందుకు ఈ రుణాలను ఉపయోగించుకోవాలన్నారు. చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. రుణాలు తీసుకున్న సభ్యులకు బీమా సౌకర్యం కూడా ప్రభుత్వం కల్పించిందని, ఏ కారణం చేతనైనా రుణం తీసుకున్న వ్యక్తి మరణిస్తే వారికి రుణ భారం లేకుండా అప్పటి వరకు ఉన్న మొత్తం రుణాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రుణ వసూళ్లను వేగవంతం చేయాలన్నారు. ఈ నెలాఖరు లోపు 99 నుంచి 100 శాతం వసూళ్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏరియా కో-ఆర్డినేటర్ బి.రవికుమార్, హెచ్‌డీ ఏపీఎం కె.గీత, స్త్రీనిధి మేనేజర్ రమేష్, ఏపీఎం రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

4 లీటర్ల సారా స్వాధీనం

సంతకవిటి: మండలంలోని పుల్లిట గ్రామంలో ఎస్‌ఈబీ అధికారులు మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన కొప్పల నాగరాజు వద్ద ఉన్న 4 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, అతడిని అరెస్ట్ చేసినట్లు సీఐ బి.శ్రీధర్ తెలిపారు. దాడుల్లో ఎస్‌ఈబీ ఎస్‌ఐలు ఎస్.పిచ్చేశ్వరరావు, ఎం.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



లక్కగూడలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని కొండవాడ, లక్కగూడ గ్రామాల్లో మంగళవారం ఎంపీడీఓ ఎస్.సాల్మన్‌రాజు ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై, అటవీ హక్కు చట్టం కింద వ్యక్తిగత, కమ్యూనిటీ భూమి నిర్వహణ, వన్‌ధన్ వికాస్ కేంద్రాల సేవలపై ఎల్ఈడీ, కళాజాత ప్రదర్శనతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సేంద్రియ ఎరువుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం పి.షణ్ముఖరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.